# NSS

National Service Scheme established in our college in the year 2008 with 2 units, NSS Unit-I & NSS Unit-II. Our NSS volunteers work heart fully  to serve the society with the motto of “Not me but You”.

Many winter camps were conducted in various villages- Ensanpally, Ponnala, Irkode, Gadicherlapally. We participated in Swachh bharath Summer internships(SBSI), Swachh Pakwada, Swachta hi seva, Swach bharath and mahatma Gandhi’s 150$^{th}$ birth anniversary celebrations.

Participated in pulse polio vaccination for 0-5 year old children, distribution of Albendazole tablets, Anti malarial tablets to the people in our locality. Visited orphanage home to serve the needy.

District Youth Parliament is conducted in the college in the year 2019. Our students are participating in Swachh survekshan with associating Muncipal Council, Siddipet. Our  volunteers participate in planting trees  and cleaning the surroundings of the college making it Clean and Green campus. We celebrated Mahathma Gandhi’s 150$^{TH}$ Birth Annivarsary with 150 chota Gandhi’s with the coolabration of Ambitus school along with other competitions.




Not Me But You - Work is Worship
National Service Scheme(NSS)
Siddipet


Not Me But You - Work is Worship
National Service Scheme(NSS)
Siddipet
GOVERNMENT DEGREE COLLEGE FOR WOMEN

# 'స్వచ్ఛత హీ సేవ'పై అవగాహన

సిద్దిపేటఎడ్యుకేషన్: సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జాతీయసేవాపథకం యూనిట్–2 ఆధ్వర్యంలో కళాశాలలో సోమవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు చేతులు శుభ్రం చేసుకోవడం, మరుగుదొడ్లు ఉపయోగించిడం, ఆహారం–ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అశోక్ మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం కళాశాల పరిసరాలను ఎన్ఎస్ఎస్



స్వచ్ఛత పనులు చేస్తున్న వలంటీర్లు

వాలంటీర్లు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సామ సువర్ణాదేవి పాల్గొన్నారు.

సాక్షి Tue, 18 September 2018
epaper.sakshi.com/c/32297844

# శిబిరం.. చైతన్య సంకేతం

'జాతీయ సేవాపథకం శిబిరం మాలో ఉత్తేజం నింపింది. వారం రోజుల పాటు ఓ గ్రామంలో ఉండడం వల్ల గ్రామీణ స్థితిగతులు తెలిసి వచ్చాయి. వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించే అవకాశం దక్కింది. మా సామాజిక బాధ్యత అవగతమైంది. జీవితంలో ఇది మరపురాని ఘట్టం' అంటున్నారు సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 విద్యార్థినులు. వీరంతా సిద్దిపేట మండలం ఎన్సాన్‌పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వారం రోజుల పాటు బస చేసి శిబిరంలో పాల్గొన్నారు. ఈ అంశంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

న్యూస్‌టుడే, సిద్దిపేట

విద్యార్థినుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందించడం లక్ష్యంగా జాతీయ సేవా పథకం శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్సాన్‌పల్లిలో దాదాపు 50 మంది విద్యార్థినులు వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టి జనచేతన కలిగించారు. హరితహారం, మూఢనమ్మకాల వల్ల కలిగే దుష్ఫలితాలు, విద్య ఆవశ్యకత చాటుతూ ఇంటింటా ప్రచారం చేశారు. మూఢ నమ్మకాలు, దేశభక్తి, తెలంగాణ సంస్కృతి, వరకట్న దురాచారంపై నాటకాలు ప్రదర్శించారు. సిద్దిపేటకు చెందిన గైనకాలజిస్టు అరుణతో వైద్యశిబిరం ఏర్పాటు చేయించి మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంలో విద్యార్థినులు కీలక పాత్ర పోషించారు. మహిళల ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పించారు. గణతంత్ర వేడుకకు ఒక రోజు ముందుగా శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భిక్షపతి దేశభక్తి, సరిహద్దుల్లో సైనికులు పోషిస్తోన్న పాత్రను వివరించడంతో వీరిలో దేశభక్తి బావాలు మరింతగా ఇనుమడించాయి. హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ప్రతినిధులు స్వరూపరాణి, నగేశ్ మూడు రోజుల పాటు ధ్యానంపై ఇచ్చిన శిక్షణతో ఉత్తేజితులయ్యారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే వీరు ధ్యానం ఆవశ్యకత గుర్తించారు. ధ్యానం చేయడం వల్ల మరింత ఉత్సాహంగా ఉండడంతో పాటు చదువులోనూ రాణించగలుగుతామనే భావన వ్యక్తం చేశారు. గర్ల్ చైల్డ్ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సువర్ణదేవితో పాటు స్వరూపరాణి ఆడపిల్లల ఆవశ్యకత, భ్రూణహత్యల నివారణ అంశంపై అవగాహన కల్పించారు. దీంట్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని 'ఆడపిల్ల' గొప్పతనం వివరించారు. సమాజంలో స్త్రీ పాత్ర ఎంత గొప్పదో చాటిచెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని, అది మరింత పెరగాలని అభిలషించారు. గణతంత్ర దినోత్సవం నాడు వివిధ అంశాలపై నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నెల 27వ తేదీన ముగింపు కార్యక్రమంలో సీపీ శివకుమార్ పాల్గొని ప్రశ్నించేతత్వం నేర్చుకోవాలని, చైతన్యంగా ఉండాలని సూచించారు. అందరికీ ధ్రువపత్రాలు అందజేశారు.



సీపీ శివకుమార్‌తో విద్యార్థినుల బృందం

**అవగాహన కల్పించాం:** సుప్రజ, విద్యార్థిని

వారం రోజుల పాటు శిబిరంలో పాల్గొనడం గొప్ప అనుభూతి కలిగించింది. వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాం. మాకు తెలిసిన విషయాలను పదిమందికి చెప్పడం ఆనందం కలిగించింది. వారం రోజులు క్షణాల్లా గడిచాయి. నాటకాల రూపంలో వరకట్న దురాచారం అంశాన్ని ప్రదర్శించడం వల్ల చాలామంది చైతన్యవంతులయ్యారు.

**సమష్టి తత్వం బోధపడింది:** స్రవంతి, విద్యార్థిని

శిబిరం వల్ల కొత్త విషయాలు నేర్చుకున్నాం. ప్రధానంగా సమష్టితత్వం గురించి బోధపడింది. అంతా ఒక్కటై ముందుకు సాగితే సమాజంలో మార్పు తీసుకురావచ్చనే నమ్మకం కలిగింది. మా వంతుగా గ్రామంలో వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాం.


Not Me But You - Work is Worship
tional Service Scheme(NSS)
Siddipet
ATION THROUGH PERSONALITY DEVELOPMENT
RNMENT DEGREE COLLEGE FOR WOMEN
Unnamed Road, Ganesh Nagar, Mohinpura, Siddipet, Telangana 502103, India
Siddipet
Telangana
India
2021-01-31(Sun) 12:29(pm)
28°C
82°F
Post Office
puttapati sai baba temple
Government General Hospital
Gangamma Gudi
Google


ATIONAL SE
DI TH PARLIA


SCHOOL BUS